ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

● తుంగతుర్తిలో బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ధర్నా

తుంగతుర్తిలో మెయిన్‌రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న మహిళలు, నాయకులు

తుంగతుర్తి, డిసెంబర్ 16: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో సోమవారం తుంగతుర్తి మెయిన్‌రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మాజీ ఎంపీపీ గుండగాని కవితరాములు గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి నెల మహిళలకు రూ.2,500, కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, ఆసరా పింఛన్ల పెంపు వంటి హామీలను విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో హామీలను అమలు చేస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు తునికి లక్ష్మి, తాటికొండ సోమలక్ష్మి, రేగటి మంజుల, ఆకారపు మంజుల, బొంకూరి విమల, నర్సమ్మ, ప్రేమలత, బొందమ్మ, ముత్తమ్మ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు

● అఖిలపక్ష, ప్రజా సంఘాల నాయకులు

ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలని నిరసన తెలుపుతున్న అఖిలపక్ష, ప్రజా సంఘాల నాయకులు

మోతె, డిసెంబర్ 16: మండలంలోని రావిపహాడ్ గ్రామంలో ఎస్ఎంకే ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు రద్దు అయ్యేంత వరకు అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. సోమవారం రావిపహాడ్‌లోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఫ్యాక్టరీ పనులు పూర్తయితే చుట్టూ 20 కిలోమీటర్ల మేర ప్రజలు జీవించే పరిస్థితి ఉండదని పేర్కొన్నారు. పంటలు నాశనమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ జోక్యం చేసుకొని అనుమతులు రద్దు చేయాలని కోరారు. ఈ సందర్భంగా 35 మందితో ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాట కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఒక్కంతుల కోటేశ్వరరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులు యాదవ్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు, సీపీఐ జిల్లా నాయకుడు దంతాల రాంబాబు, బహుజన మహాసభ జిల్లా నాయకుడు నారబోయిన వెంకట్ యాదవ్, పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు, నల్లెడ మాధవరెడ్డి, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీరు రాక ఇబ్బందులు

● అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తుల ఆరోపణ

సాగర్ కాల్వ నుంచి నీటిని పట్టుకొస్తున్న గ్రామస్తులు

గరిడేపల్లి, డిసెంబర్ 16: మండల పరిధి కల్మల్‌చెర్వు గ్రామంలోని కోట కింద బజార్‌లో గత 15 రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పైపులైన్ పగలడంతో అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. నల్లా నీరు రావడం లేదని లైన్‌మెన్‌ని అడిగితే తనకు సంబంధం లేదని చెప్పాడని తెలిపారు. దీంతో ఊరి బయట సాగర్ కాల్వ నుంచి నీటిని తెచ్చుకొని కుటుంబ అవసరాలకు వినియోగిస్తున్నామని వెల్లడించారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు హరికృష్ణ, సంధ్య, మౌనిక, నాగరాజు, మంగమ్మ, రాజి తదితరులు కోరారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి నేడు 'చలో అసెంబ్లీ'

● పీడీఎస్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అఖిల్‌కుమార్

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 16: విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్యూ ఆధ్వర్యంలో నేడు నిర్వహించే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీడీఎస్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేటలోని లెనిన్ నగర్‌లో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తయినా విద్యారంగ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. నేటికీ విద్యాశాఖకు మంత్రిని కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు, విద్యార్థుల ఆత్మహత్యలను నివారించాలన్నారు.నాయకులు సూరం విజయ్, వినయ్, మాతంగి విజయ్, వివేక్, సాయి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రోడ్డుపై భవన నిర్మాణ వ్యర్థాలు

● రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు

రోడ్డుపై ఉన్న భవన నిర్మాణ వ్యర్థాలు

కోదాడ టౌన్, డిసెంబర్ 16: పట్టణ పరిధి 19వ వార్డు భవానీ నగర్‌లోని మదిరా కృష్ణారెడ్డి వీధిలో రోడ్డుపై భవన నిర్మాణ వ్యర్థాలు, పెద్ద పెద్ద బండ రాళ్లు వేయడంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి వ్యర్థాలను పడేసిన వారిపై చర్యలు తీసుకొని, సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, డిసెంబర్ 16: ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు ప్రాధాన్యత ఇస్తూ, త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి ప్రజావాణి నిర్వహించారు. 79 దరఖాస్తులు రాగా వాటిని ఆయా శాఖల అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం చేసుకుంటున్న దరఖాస్తులను పరిశీలించి వాటిని పరిష్కరించాలన్నారు. సమస్య పరిష్కరించక పోతే వాటికి గల కారణాలు తెలపాలన్నారు. ఇంటింటి కుటుంబ సర్వే జిల్లాలో విజయవంతంగా పూర్తి చేశామని, అదే స్ఫూర్తితో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ వీవీ అప్పారావు, డీఎఫ్ఓ సతీశ్‌కుమార్, సీపీఓ ఎల్.కిషన్, డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం, డీఈఓ అశోక్, డీటీడీఓ శంకర్, డీడబ్ల్యూఓ నరసింహారావు, డీఏఓ భాస్కర్ రెడ్డి, డీఎండబ్ల్యూఓ జగదీశ్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, బీసీ అభివృద్ధి అధికారి అనసూయ, ఎల్‌డీఎం బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

'కార్పొరేట్‌కు దీటుగా ఇంటిగ్రేటెడ్ స్కూల్'

స్కూల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ, ఆర్కిటెక్ట్ మనోజ్

చిలుకూరు, డిసెంబర్ 16: చిలుకూరు గుట్టల్లో రూ.300 కోట్లతో త్వరలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (ఇంటిగ్రేటెడ్) స్థలాన్ని సోమవారం బెంగళూరుకు చెందిన ఆర్కిటెక్ట్ మనోజ్, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని హంగులతో నూతన టెక్నాలజీకి అనుగుణంగా స్కూల్ భవనాలు నిర్మించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అందుకు అనుగుణంగా భవన నిర్మాణ ప్రణాళిక తయారు చేయనున్నట్లు ఆర్కిటెక్ట్ వెల్లడించారు. కార్యక్రమంలో ఏఓ కోట రామిరెడ్డి, తాసీల్దార్ ధ్రువకుమార్, ఆర్ఐలు సీతయ్య, శ్వేత పాల్గొన్నారు.

'క్రీడల్లో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి'

హుజూర్‌నగర్, డిసెంబర్ 16: విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సీఐ చరమంద రాజు అన్నారు. సోమవారం పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంప్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ బేస్‌బాల్ జిల్లాస్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, డీవైఎస్ఓ రామచంద్రం, ఎస్టీఎఫ్ జిల్లా సెక్రటరీ ఆజాం, ఎంఈఓలు సైదానాయక్, చత్రునాయక్, హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, పీఈటీలు జనార్ధన్ రెడ్డి, సునీల్‌కుమార్, హుస్సేన్, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్'ను జయప్రదం చేయాలి

● గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రవిచంద్ర

మోతె, డిసెంబర్ 16: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో నేడు నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర కోరారు. సోమవారం మండల కేంద్రం మోతెలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, పీఆర్సీ అమల్లో కార్మికులను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు ఇప్పటి వరకు బకాయి ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని, ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండలాధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, పరశురాములు, గురవయ్య, స్కైలాబ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

112 అడుగుల జాతీయ జెండా ట్రయల్ రన్ విజయవంతం

నడిగూడెం, డిసెంబర్ 16: జాతీయ జెండా రూపుదిద్దుకున్న మండల కేంద్రంలోని రాజావారికోటలో 112 అడుగుల ఎత్తులో జాతీయ జెండా ఏర్పాటు చేయనున్నట్లు డాక్రి సంస్థ చైర్మన్ కుర్రా జితేంద్ర బాబు తెలిపారు. సోమవారం దక్కన్ ఆర్కియలాజికల్ రీసెర్చ్ అండ్ కల్చరల్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో 112 అడుగుల జాతీయ జెండా ఏర్పాటుకు సంబంధించి నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. జనవరిలో జాతీయ జెండా ఆవిష్కరణకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరుకానున్నట్లు డాక్రి సంస్థ డైరెక్టర్ హిమబిందు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీతులసమ్మ, సామినేని రమేశ్, వంశీ, ప్రసాద్ తదితలు పాల్గొన్నారు.

'వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి'

నేరేడుచర్ల, డిసెంబర్ 16: పట్టణంలోని బెనర్జీ ఆసుపత్రిలో ఈ నెల 18న నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరం ప్రచార కరపత్రాన్ని లయన్స్ క్లబ్ సభ్యులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాట్లాడుతూ.. తాటికొండ జానకిరాంరెడ్డి సహకారంతో గుండె, ఎముకల వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, బట్టు మధు, గుండా సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాస్, సైదిరెడ్డి, విశ్వనాథం, శ్రీనివాస్, సైదులు, లక్ష్మారెడ్డి, రామ్మూర్తి పాల్గొన్నారు

ముస్లిం మైనార్టీ కమిటీ ఎన్నిక

నేరేడుచర్ల, డిసెంబర్ 16: నేరేడుచర్ల ముస్లిం మైనార్టీ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక పెద్ద మసీద్‌లో మౌలానా అబ్దుల్ ఖాదర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా ఖాదర్ పాషా, ఉపాధ్యక్షుడిగా షేక్ బాషా (కౌన్సిలర్), కార్యదర్శిగా అబుల్ హఫీజ్, సహాయ కార్యదర్శిగా అబ్దుల్ ఇస్తియాక్, కోశాధికారిగా యూసుఫ్, సలహాదారులుగా ఖాదర్ ఖాన్, మీరా, ఇబ్రహీం, రహీం, కరిముల్లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

అర్వపల్లి, డిసెంబర్ 16: మండలంలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన వేముల లక్ష్మణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. సోమవారం లక్ష్మణ్ కుటుంబానికి రేఖ ఛారిటబుల్ ఫౌండేషన్ ఫౌండర్ బోయలపల్లి రేఖ రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేముల గణేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

'రాజకీయాలకు అతీతంగా అర్హులకు ఇండ్లు ఇవ్వాలి'

గరిడేపల్లి, డిసెంబర్ 16: రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ సభ్యత్వ నమోదులో భాగంగా మండలంలోని కాల్వపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన పార్టీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదవారికి, అసలు ఇండ్లు లేని వారికి, నిరాశ్రయులకు మొదటి ప్రాధాన్యతగా ఇండ్లను కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ గ్రామ కార్యదర్శి చేవ వెంకన్న, నాయకులు సాగి సరోజనమ్మ, చేవ సైదులు, పొర్ల లక్ష్మయ్య, యల్లావుల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

'రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి'

నడిగూడెం, డిసెంబర్ 16: ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టి తమ కుటుంబాన్ని, సమాజాన్ని ఆరోగ్యంగా ఉంచాలని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి అన్నారు. ప్రకృతి వ్యవసాయ చైతన్య యాత్రలో భాగంగా సోమవారం మండల పరిధిలోని వేణుగోపాలపురం, బృందావనపురం, సిరిపురం గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడడం వలన అనేక వ్యాధులు సంభవిస్తాయని తెలిపారు. నేలసారం పెరగాలంటే ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

మఠంపల్లి, డిసెంబర్ 16: క్రిస్మస్‌ను పురస్కరించుకొని మండల పరిధిలోని అల్లీపురం గ్రామంలో ఇమ్మానియేల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల స్థాయి కబడ్డీ పోటీలను సోమవారం స్థానిక ఎస్ఐ పి.బాబు, పాస్టర్ మార్టిన్ లూథరన్ ప్రారంభించారు. మూడు రోజుల పాటు కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు విజయ్, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు ప్రభు, కమిటీ సభ్యులు రమేశ్, రాకేశ్, మహేశ్, అనిల్, కోటేశ్వరరావు, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళ మెడలోని పుస్తెలతాడు అపహరణ

పెన్‌పహాడ్, డిసెంబర్ 16: మహిళ మెడలోని బంగారు పుస్తెలతాడు అపహరించిన ఘటన మండలంలోని లింగాల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధితురాలి కథనం ప్రకారం.. లింగాల గ్రామానికి చెందిన దూదిపాల రమణమ్మ (40) సోమవారం మధ్యాహ్నం పశువులను మేపుతుండగా, బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడలోని రెండున్నర తులాల పుస్తెలతాడును లాక్కొని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు హెడ్ కానిస్టేబుల్ యాదగిరి తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మేళ్లచెర్వు, డిసెంబర్ 16: అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ పరమేశ్ కథనం ప్రకారం.. ప్రజల నుంచి పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు రేవూరు పాండవుల గుడి వద్ద సోమవారం తెల్లవారుజామున పోలీసులు పట్టుకున్నారు. నిందితులు పారిపోగా, 25 క్వింటాళ్ల బియ్యం సహా వాహనాన్ని స్టేషన్‌కు తరలించారు. లక్ష్మీనారాయణ, సాయి మాధవ్, బాలు, నవీన్, అప్పారావు, పద్మ, సుగుణ అనే వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆటోను ఢీకొట్టిన కారు

● ముగ్గురికి గాయాలు

కోదాడ రూరల్, డిసెంబర్ 16: ఆటోను కారు ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలైన ఘటన సోమవారం పట్టణ పరిధి సూర్యాపేట రోడ్డులోని ఆర్‌కే మేజర్ కాల్వ వద్ద చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. కోమరబండ వైపు నుంచి కోదాడకు ప్రయాణికులతో వెళ్తున్న ఆటోను ఓ కారు వెనుక నుంచి ఢీకొట్టడంతో ఆటోలోని ముగ్గురికి గాయాలయ్యాయి.

ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలు

● ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

ఎస్సీ ఇంజినీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 16: జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో పలు పరీక్షా కేంద్రాలను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బందోబస్తు నిర్వహణలో పోలీసు సిబ్బంది బాగా కృషి చేశారని తెలిపారు. ఎస్పీ వెంట సూర్యాపేట డీఎస్పీ రవి, సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరరాఘవులు, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

10 నెలల క్రితం వ్యక్తి అదృశ్యం

● చెట్లపొదల్లో కుళ్లిన స్థితిలో మృతదేహం లభ్యం

సూర్యాపేట రూరల్, డిసెంబర్ 16: పది నెలల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయిన ఓ వ్యక్తి కుళ్లిన స్థితిలో శవమై కనిపించిన ఘటన మండల పరిధిలోని కేటి అన్నారంలో వెలుగు చూసింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. కేటి అన్నారం గ్రామానికి చెందిన గంధం నాగయ్య (55) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా, నాగయ్య గత మార్చి 1వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు ఆయన ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకుండా పోయింది. దీంతో మార్చి 7న నాగయ్య భార్య లక్ష్మమ్మ సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. కాగా, గ్రామానికి చెందిన నక్కల వెంకన్నగౌడ్ సోమవారం గ్రామ శివారులోని ముత్యాలమ్మ గుడి దగ్గర ఉన్న చెట్లపొదల్లో తాటి చెట్టును ఎక్కేందుకు వెళ్లగా కుళ్లిన శవం, మనిషి పుర్రె కనిపించడంతో వెంటనే గ్రామస్తులకు సమాచారం ఇచ్చాడు. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న గ్రామస్తులు అక్కడ ఉన్న చెప్పులు, సెల్‌ఫోన్ గుర్తించి నాగయ్యగా గుర్తించారు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. నాగయ్య ఉరివేసుకొని చనిపోయినట్లుగా ఆనవాళ్లు కనపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు.

సీతారాంపురం కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

చిలుకూరు, డిసెంబర్ 16: మండలంలోని సీతారాంపురం పంచాయతీ కార్యదర్శి పలు అక్రమాలకు పాల్పడుతూ నిబంధనలకు విరుద్ధంగా గ్రామంలో రాజకీయం చేస్తున్నాడని, తక్షణమే విచారణ జరిపి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పలువురు గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పనుల కోసం వెళ్లే వారి నుంచి డబ్బులు తీసుకుంటున్నాడని, గ్రామ పంచాయతీ ఆదాయ, ఖర్చులలో తప్పుడు లెక్కలు చూపుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రశాంతంగా ఉన్న తమ గ్రామంలో పార్టీ నాయకుల మధ్య గొడవలు పెడుతున్నాడని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన వారిలో మాజీ సర్పంచ్ పల్లా ఉపేందర్, గ్రామస్తులు సూరి, అజయ్, పిల్లుట్ల లక్ష్మీనారాయణ ఉన్నారు.

'పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'

మఠంపల్లి: వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

మఠంపల్లి, డిసెంబర్ 16: గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రస్‌మియా ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్మికులను రెగ్యులర్ చేసి, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, 60వ నంబర్ జీవోను అమలు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షుడు భూక్య సైదానాయక్, ఉపాధ్యక్షుడు మామిడి అంజయ్య, బత్తుల వీరస్వామి, ధరావత్ మోతీలాల్, రహీం పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి..

నడిగూడెం: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి నేడు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందికి కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. చిమట నాగరాజు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిశోర్, పందిటి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ జన్మదిన వేడుకలు

మాజీ మంత్రి కేటీఆర్‌తో గాదరి కిశోర్‌కుమార్

తుంగతుర్తిలో నిరుపేదలకు బెడ్‌షీట్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

తిరుమలగిరిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తు